తీన్మార్
తెలుగు దినపత్రిక

# నిఘా ఒక సాకు...!

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు.వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్దంగా చెప్పలేము.ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు–2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హోవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విబేధాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్ధించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది.2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు. సూది కోసం సోదికి పోతే పాత గుట్టులన్నీ బయటపడినట్లుగా బెలూన్ ఉదంతం మీద అమెరికా చేసిన రచ్చ ఒక విధంగా దానికే ఎదురుతన్నింది.

# జవహర్ నగర్ లో దూసుకెళ్తున్న కారు

**– మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి**

జవహర్ నగర్, నవంబర్ 21(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలందరూ బిఆర్ఎస్ కు జై కొడుతున్నారని తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కారు గుర్తుకే మా ఓటు అని ప్రజలందరూ చెబుతున్నారని నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ బిజెఆర్ నగర్ లో 7వ డివిజన్ కు చెందిన ముదిరాజులు 500 మంది టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సబండవర్గాలకు వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ అన్ని



వర్గాలకు సమన్యాయం చేసిందని కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరని మహేందర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మెట్టు వెంకన్న, కార్యకర్తలు, మహిళలు, స్థానికుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి చిరస్మరణీయుడు

**– మామిడాల బిక్షపతి**



ఆలేరు, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): పీడిత ప్రజల కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడి నేలకొరిగిన కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా అమరుల స్తూపం పై జెండా విష్కరణ చేసి కామ్రేడ్ విట్టల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, కళ్లెపు ఆడవెయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మామిడాల బిక్షపతి, మామిడాల బాల మల్లేష్, ఐఎఫ్టియు నాయకులు పంజాల మురళి, పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, నాయకులు మోతిలాల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజ్, నాయకులు పైసా రాందాస్, ఎర్రబెల్లి ఐలయ్య, గుండె బాల్ నర్సయ్య , నమిలి జాంగిర్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, నాయకులు మల్గా సాయి, ఎం.మధు, ఎం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి ఎమ్మార్పీఎస్ మద్దతు

పాలేరు ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణ జీవో అమలు కోసం బేషరతుగా ముందుకొచ్చిన బిజెపి పార్టీకి ఎమ్మార్పీఎస్ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఎమ్మార్పీస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేశారు. మంగళ వారం కూసుమంచి



మండల కేంద్రంలో పాలేరు డివిజన్ స్థాయి ఎమ్మార్పీఎస్ నాలుగు మండలాల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లాఅధికార ప్రతినిధి అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జీవో అమలపట్ల గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పూర్తి నిర్లక్ష్యం వహించడం వలన నేటి వరకు వర్గీకరణ జీవో అమలకు నోచుకోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాదిగల పట్ల పూర్తిగా ద్వేషాన్ని పెంచుకొని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను రెండుసార్లు జైల్లో పెట్టిన సందర్భం టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు. వర్గీకరణ అమరపట్ల దేశంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ జీవో అమలపట్ల పూర్తి నిర్లక్ష్యం వహించిందని, అదేవిధంగా కేసీఆర్ క్యాబినెట్లో ఒక మాదిగకు సముచిత స్థానం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని స్పష్టం చేశారు. నేడు వర్గీకరణ ఆములపట్ల దేశరత్తుగా జీవో అమలు చేయటానికి ముందుకు వచ్చిన బిజెపి పార్టీకి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు పూర్తిస్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అదేవిధంగా బిజెపి అభ్యర్థులను గెలిపించడంలో సమాజం కూడా సహకరించి బిజెపి అభ్యర్థులను గెలిపించటానికి ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి చేస్తుంది ఎందుకంటే సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు కులమత బేధం లేకుండా సామాజిక తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను పోరాడి సాధించి సమాజానికి అందించిన చరిత్ర ఎంఆర్పిఎస్ ఉందని, అందులో భాగంగా వృద్ధుల వితంతుల పింఛన్ సాధన వికలాంగుల పెన్షన్ సాధన గుండె జబ్బుల విషయంలోఆరోగ్యశ్రీ కార్డు సాధన బియ్యం కోటపెంపు సాధన కోసం మందకృష్ణ మాదిగ పాదయాత్ర సాధన చేసి ఇంకా అనేక సందర్భాల్లో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో విధాలుగా పోరాడి వారు ఆపదలో ఉన్న సమయంలో జైల్లో ఉన్న సమయంలో విడిపించిన చరిత్ర ఎంఆర్పిఎస్ ఉందని గుర్తు చేశారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఎమ్మార్పీఎస్ చేస్తున్న విజ్ఞప్తిని సహృదయంతో స్వీకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము రోశయ్య మాదిగ, తెల్లా పాలెం మండల అధ్యక్షుడు రూరల్ ఇన్చార్జి పగిడిపల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు రాయల రాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ కూసుమంచి మండల సీనియర్ నాయకులు కనకం భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మాదాసు వెంకన్న మాదిగ, ఎమ్మెస్అప్ మండల నాయకులు పఘీడికత్తుల వినయ్ మాదిగ, పేరెల్లి ఉపేంద్ర మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**– "తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి రుణం తీర్చుకోవాలి"**

నేరేడుచర్ల, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలంలో కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డిగెలుపును ఆకాంక్షిస్తూ బక్కయ్య గూడెం, పత్తేపురం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఆరు గ్యారెంటీలు వివరిస్తూ నిరుద్యోగులు మరియు రైతులు మహిళలు అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని, గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నేరేడుచర్ల జడ్పిటిసి రాపోలు నరసయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతమల్ల సైదులు, కట్టా రామారావు, పారుపల్లి సత్యనారాయణ, మేకల వెంకట్ రెడ్డి, నూకలరెడ్డి



సత్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామ్ రెడ్డి వెంకటయ్య, రాముడు, శీను, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



నేరేడుచర్ల, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో శానంపూడి సైదిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఐదో వార్డ్ మరియు 13, 14 వార్డులు, కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ని నమ్మితే కరువు కాటకాలే కాంగ్రెస్కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవు ప్రజల కోసం పనిచేసే చరిత్ర కాంగ్రెస్ కి లేదు, కొట్లాటలు దందాలు



ఆ పార్టీ నైజం ప్రచారంలో భాగముగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకై కారు గుర్తుకు ఓటు వేయమని ప్రచారం నిర్వహిస్తు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు సంబండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నా అంటే నేను ఉన్న అని పలికే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బూతులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కావున వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని పలువురు నాయకులు కోరారు.

# సునీత "అమ్మ"ను ఆశీర్వదించండి





రాజపేట, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): మా అమ్మ నాయకురాలు కాదని ప్రజా సేవకురాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు హర్షిత రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఆమె కూతురు మండలంలోని సింగారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సింగారం ఇంచార్జ్ మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు గ్రామ శాఖ అధ్యక్షులు కొండ పాండరి, నాయకులు బోనాల వెంకటేష్, కర్ల భానుచందర్ రెడ్డి, శ్రీశైలం, నాగపురి కరుణాకర్, కొవ్వూరి కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ధ్యాప మల్లేశం, తాడం కిషన్, రాజయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ముమ్మర
## వాహనాల తనిఖీలు



రాజాపేట, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజపేట మండలంలో మంగళవారం తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఎస్సై సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు, స్థానిక పోలీసు బృందం, అధికారులు వాహనాలను 21 నా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు, నిబంధనలకు విరుద్ధంగా మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలను కొనసాగించారు.

# మంచిరెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయండి



**– బిఆర్ఏస్ యువజన యువ నాయకులు జెర్కొని రాజు**

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్):
ఇబ్రహీంపట్నం మున్సిపాలీటీలోని 154వ బూత్ లోని యువకులతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఏస్ యువజన యువ నాయకులు జెర్కొని రాజు సమావేశమయ్యారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభిఆర్ఏస్ అభ్యర్థి ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని, చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలింపిచాలని జెర్కొని రాజు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కసరమోని మల్లేష్ యాదవ్, త్రిలోక్, వినోద్, మల్లేష్, దయచారి, జలంధర్, వేంకటేష్, రవి, బూత్ సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, : నాబార్డు ఆధ్వర్యంలో ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాబార్డు గ్రామీణ మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. 15 రోజుల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు 750 ట్కస్టైపెండ్ అందిస్తారని తెలిపారు. గ్రామానికి చెందిన వంగ పుల్లమ్మ, ఎల్లారెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాలను రవీందర్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు సిరిగిరి లక్ష్మి, అజ్మీర బాల్యానాయక్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, కొత్తింటి హన్మంతరెడ్డి, రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, అంజిరెడ్డి, నాబార్డు బృందం సభ్యులు నరేశ్, మల్లికార్జున్, కరుణాకర్ పాల్గొన్నారు.

# కొలనుపాకలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్





ఆలేరు, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో బిఆర్ఎస్ వివిధ హోదాల ముఖ్య నాయకులు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కొలనుపాక గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు గాదె రాజి రెడ్డి, 1వ వార్డు సభ్యులు పత్తి ఎల్లమ్మ , రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ డాక్టర్ బైరి రమేష్, మాజీ 1వ వార్డు సభ్యులు మోతే మైసయ్య, సీనియర్ నాయకులు గాదె కాశిరెడ్డి, వాన రాశి నరసింహులు, పత్తి నరసింహులు, పత్తి సాయిలు, మలిగే సాయిలు, నూనె ఉప్పలయ్య, వానరాశి తిరుపతి, చొప్పరి బాలరాజు మామిడాల కర్ణాకర్, క్రాంతి దేగల జాంగిర్ పెద్ద ఎత్తున 100 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్, ఆకవరపు మోహన్ రావు, సందుల సురేష్, కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాదె సోమిరెడ్డి, మామిడాల అశోక్, వానరాశి నరసింహులు, బండ వీర మల్లయ్య, చిరబోయిన జగతయ్య, షామీర్పేట వేణు, చిరబోయిన రమేష్, యాట ఉపేందర్, మాటూరి నర్సింలు, వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటేం మహేష్, ఉపాధ్యక్షులు వల్లపు పరుశరాములు, మైనారిటీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ఖాన్, గౌరవ వార్డు సభ్యులు ఆకుల రాజు కరుణ, గాండ్ల మఠం రాజశేఖర్, అమృతం బాలరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంధమల్ల నవీన్, కర్రె సునీల్, చిలుక సురేష్, అబ్బసాని బాలరాజు, చిరబోయిన మధు, చందు, మధు, హరీష్, రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి దయానంద్ గౌడ్ ను గెలిపించుకుంటాం

## – మ్మార్పీఎస్ నేతలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ నివాసంలో నియోజకవర్గ ఎమ్మార్పీస్ నేతలు మంగళవారం రోజు ఉదయం కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా ఉందని, నరేంద్ర మోడీ తోనే వర్గీకరణ సాధ్యమని అన్నారు. మూడు దశాబ్దాల పోరాటం ఫలించే క్షణం ఆసన్నమైనదని అన్నారు. ఏమ్మేస్పి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కాళ్ళ పాండు, ఎమ్మార్పీస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము మహేష్ లు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అణగారిన వర్గాల పోరాట నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పక్షాన శక్తివంచన లేకుండా పనిచేసి, బిజెపి పార్టీని గెలిపించుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయిలోని ఎమ్మార్పీస్ నేతలంతా ఈ బాధ్యత భుజానికెత్తుకొని ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీకి ఓటువేయాలని ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజెపి



తోనే సామాజిక న్యాయం సాధ్యమని, తెలంగాణలో బిసి సీఎం ని ప్రకటించి బిజెపి పార్టీ నవశకానికి నాంది పలికిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మేస్పీ కో ఇంచార్జ్ సిద్దిపురం శ్రీకాంత్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఇంచార్జ్ పంది సతీష్, ఇబ్రహీంపట్నం మండలం ఇంచార్జ్ జుట్టు సతీష్, యాచారం మండల ఇంచార్జ్ మాలి మహేష్, మంచాల మండల ఇంచార్జ్ ముత్యాల శివకృష్ణ, అర్జున్ రెడ్డి, రమేష్, దండె శ్రీశైలం, తూళ్ల నర్సింహా గౌడ్, బొంగు రఘు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

## – 45 వార్డు నుంచి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

## – పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ

సూర్యాపేట టౌన్, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, సూర్యాపేట శాసన సభ్యులుగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి మూడో పర్యాయం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డు అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు సిఎం కెసిఆర్ నాయకత్వంలో సూర్యాపేట లో మంగళవారం జరిగే ప్రజాశీర్వాద సభకు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, రైతులకు 24 గంటలు విద్యుత్ ను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిందని అన్నారు. గతంలో



ఎన్నడు లేనివిధంగా విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తోపాటు సూర్యాపేట పట్టణంలో మినీ ట్యాంక్ బండ్, మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, నూతన కలెక్టరేట్ కార్యాలయం ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారు రాజా, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ తథ్యం

## – 13 వార్డునుంచి ప్రజా ఆశీర్వాద సభకు దండులా తరలివెళ్లిన గులాబీ శ్రేణులు



సూర్యాపేట టౌన్, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, సూర్యాపేట శాసన సభ్యులుగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి మూడో పర్యాయం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని 13 వ వార్డు అధ్యక్షుడు ఎస్ కె రఫీ, అన్నారు. జిల్లా కేంద్రంలోని 13వ వార్డు అధ్యక్షులు రఫీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు సిఎం కెసిఆర్ నాయకత్వంలో సూర్యాపేట లో మంగళవారం జరిగే ప్రజాశీర్వాద సభకు గాంధీ నగర్ నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, రైతులకు 24 గంటలు విద్యుత్ ను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిందని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తోపాటు సూర్యాపేట పట్టణంలో మినీ ట్యాంక్ బండ్, మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, నూతన కలెక్టరేట్ కార్యాలయం ను ఏర్పాటు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ అభ్యర్థులను సూర్యాపేట లో ఓడించి, బిఆర్ఎస్ గెలిపించాలని కోరారు. పిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు దేవరకొండ జనార్ధన్, వార్డు ఉపాధ్యక్షులు జానీ పాషా,సలేంద్ర చారీ, ఎండీ రెహ్మాన్, నజీర్, జలీల్ పాషా, నాగేశ్వరరావు, గ్యార కనకయ్య, వేణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు అభివృద్ధి గొంగిడి దంపతులతోనే సాధ్యం

## – గుర్రం నరసింహులు

రాజపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఆలేరు అభివృద్ధి గొంగిడి దంపతులతోనే సాధ్యమని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు అన్నారు. మంగళవారం ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని నేమీల లో ఇంచార్జ్ గుర్రం నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఆలేరు మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ గొంగిడి సునీత కి పట్టం కట్టాలని నరసింహులు కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖఅధ్యక్షులు ఎండి.యాకూబ్, ఎంపీటీసీ మేక



రాజిరెడ్డి, ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకట్ రెడ్డి, పులి చంద్రమౌళి, సిద్ధులు, కరుణాకర్, ప్రభాకర్, బాలకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఆలేరులో బీర్లా గెలుపు ఖాయం

## – ఎంపిటిసి మౌనిక నగేష్

రాజపేట, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): రేణికుంట గ్రామంలో ఎంపీటీసీ మౌనిక నగేష్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బీర్ల ఐలయ్య గారిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నగేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల 2500 మరియు 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ప్రతి వరి పంటకు 500 రూపాయల బోనస్, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలము మరియు ఐదు లక్షలు యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు చేయూత పథకం కింద 4000 నెలవారి పెన్షన్లు మరియు 10 లక్షల వరకు



రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా, ఇవ్వనన్నట్లు ప్రతి ఒక్క ఓటర్కు తెలియజేశారు అందుకే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కు అండగా నిలవాలని చేతి గుర్తుకు ఓటు వేసి బిర్లా ఐలయ్య గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుడిగే నరసయ్య, కోరే మల్లయ్య, బూర్గు నర్సిరెడ్డి,.బొద్దుల స్వామి, నాగపురి భాస్కర్, కొక్కొండ సిద్ధులు, రంగ ఆంజనేయులు, నాగపురి సదానందం, పోసుగొండ దశరథ, వెంకటేష్ దయ్యాల ఆంజనేయులు, దయ్యాల వెంకటేష్ ,నక్క మల్లయ్య, పాల పాండరి, రంగలకిష్టయ్య, మాచర్ల మాతయ్య, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బుడిగే సాయి జగదీష్ బన్నీ బాబు మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరు దీవిస్తే ఎమ్మెల్యే నుండి మంత్రిని అయ్యాను

## – ఎట్లుండే తెలంగాణ ఎట్లా అయిందో మీరు చెప్పాలి

## – 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 3000 ఇస్తాం

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఆభ్యర్థి కెటిఆర్ రోడ్ షో అట్టహాసంగా జరిగింది. ఎట్లుండే ముస్తాబాద్ ఎట్లా అయిందో మీకు తెలుసు అని మన ప్రభుత్వం రెండుపంటలకు తాగడానికి స్వచ్చమైన నీటిని అందిస్తున్నాం అని .దేవాలయాలకు నిధులు కేటాయించి ఉన్నత స్థితిలో కి మార్చుతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తానని, ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే గా మంత్రిగా గెలిపించారు. నెంబర్ వన్ గా వున్నాను కాంగ్రెస్ వున్నప్పుడు అధికారంలో ఉన్నప్పుడు బాగా గోస ఉండే మొఖ్ఖయి పల్లి, బాధనకల్, నమపూర్, ముస్తాబాద్ కావచ్చు, మద్దికుంటా, అవునూర్ గూడెం కావచ్చు, తుర్కపల్లి కావచ్చు తెలిసిన వాళ్ళు సచ్చిపోతే మనమే ఫోన్ చేసి కరెంట్ వేసుకునేటోళ్లం ఇయ్యళ్ల ఎట్లుంది రాత్రుళ్ళు కరెంట్ మోటార్ పెట్టడానికి కలిపోయే మోటర్ల పాములు తేళ్లు కుట్టి సచ్చిపోదురు కాంగ్రెస్ వాళ్లు రేవంత్ రెడ్డి బీద బిక్కి రైతులు 3 గంటలకంటేహా ఎక్కువ అవసరంలేదు అనవసరంగా ఇస్తున్నాడు 10 హెచ్ పీ మోటార్ ఉంటే 3 గంటల్లో పారుతాది అన్నాడు. రైతుబంధు బేకర్ అని ఉత్తమ్ అంటుండు బట్టివిక్రమార్క ధరణి బంధు చేసి పట్వారీ పాలన కావలని అంటున్నాడు. వీఆర్వో వ్యవస్థ కావాలా, రైతు బంధు వచ్చు అని కాంగ్రెస్ పాలసమల్ల కావాలా అర్ధరాత్రి బాయికడుకి ఊయి పండల్లన నైతిక హక్కు లెదు బంపర్ ఆఫర్ ఇస్తున్న మా ముస్తాబాద్ మండలం రర్రి చుదుర్రి లైన్ కట్టి కరెంటు పట్టుకొని చుదలి అని అన్నారు. ఒక్కచాన్స్ అంటున్నారు. 11 సార్లు ఛాన్స్ ఇచ్చామని 55 ఏళ్ళు మోసపోయం కుడెల్లి వాగుల నీళ్లు తెచ్చి పెద్ద చెరువు నిమిపినం సాగునీరు రాలేదా తాగునీరు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎగిరెగిరి పడుతున్నారు. 55 ఏళ్ళు అధికారం లో వున్నప్పుడు ఎం పికిర్రు అనిహావివిధ రకలా సంకేష్ పథకాలు ఎందుకేజ్ ఇవ్వలేదు తెలంగాణలో ఎక్కడ జరగని అభివృద్ధి మనకు జరిగింది ఇయ్యళ్ల మొత్తంనిధులు సిరిసిల్లా, సిద్దిపేట, గజ్వేల్ కి తీసుకెళ్తున్నారు. అని అంటున్నారు ఇక్కడి నేత అభివృద్ధి కాలేదు అని అంటున్నాడు. పెన్షన్లు, షాధి ముబారక్ కెసిఆర్ కిట్టు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. ఈ సారి అధికారం లోకి వస్తేహా5 మంచి కార్యక్రమాలు చేస్తాం 1.ఆసరా పెన్షన్ అందుకుంటున్న వారికి రూ.5000/ ఇస్తాం, 18 సంవత్సరాల నిండిన ప్రతి యువతికి సౌభాగ్య లక్ష్మి కింద ప్రతి మహిళకు రూ.3000/ –,కొత్త రేషన్ కార్డు జనవరి నెలలో 46 లక్షల మందికి పెన్షన్లు అలాగే బీడీకార్మికులకు పెన్షన్ ఇస్తున్నాం, 2.రైతు బంధు రూ.10000/







– నుండి రూ.16000/– పెయించుతాం 3.తెల్లరేషన్ కార్డు దారులకు గ్యాస్ సిలిండర్ 800 మేంభరిస్తూ కేవలం 400 కి మీకు ఇస్తాం 4.సన్నబియ్యం జనవరి నుండి ఇస్తాం 5.కెసిఆర్ ఖమ్మం పోతే ఆడిబిడ్డ అడిగింది రైతు ఆయన కౌలు రైతు అయిన 500000 సిరిసిల్లా జిల్లా అయింది సిరిసిలలోనే కలెక్టర్ వున్నాడు. మెడికల్ కాలేజి వచ్చింది ఇంజనీరింగ్ వ్యవసాయ కాలేజ్ వచ్చింది జనవరి లోపు ముస్తాబాద్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. మన చెరువులు, బతుకులు, బడులు బాగాయిన్నాయి ప్రతి బడి బాగుచెయ్యలని కోరిక నెరవేరింది దేశం లో ఎక్కడికి పోయిన సిరిసిల్లా ఎమ్మెల్యే ను అని చెప్తా, నర్మల చెరువు నిండాలి అని కోరిక వుండే మన గూడూర్ కాలువ దుంకు తాలేదా. బంగారం లాంటి వడ్లు పండుతున్నాయి. చంద్రుణ్ణి చూడచ్చు అందులోవున్న చిన్న మచ్చను చూడద్దు 9 నర లో చేసిన పనులు మీ ముందు ఉన్నది సోషల్ మీడియాలో ఉన్నది నమ్మకండి కుల రాజకీయాలు చేస్తున్నారు అభివృద్దే, సంక్షేమమే మా కులం అలోచనుంచి ఓటు వెయ్యండి గతంలో 50 వేళా మెజార్టీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కొత్త రేషన్ కార్డు అలకలు అసంతృప్తులు అలిగిన గులిగిన మన చేతుల్లో ఉండాలి. బీజేపీ,కాంగ్రెస్ ఓనర్లు డీల్లోలో ఉంటే మనం రాష్ట్రంలో ఉం ఆమె ఆగం గాకండి ఆలోచించండి మల్లన్న సాగర్ నీళ్లు బధనకల్ కు రప్పించాం అని కేటీఆర్ అన్నారు. ముస్తాబాద్ ప్రజలు ఆధారిస్తారో లేదో చూడాలని గతంలో ఎప్పుడు కూడా ముస్తాబాద్ లో పాల్గోనని కేటీఆర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు ఇప్పటికె గత కొంతకాలంగా గెలుస్తూ వస్తున్నారు. కానీ వీటికి భిన్నంగా రానున్న ఎన్నికల్లోకారును ఆధారిస్తారో లేదో చూడాలి.

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష

## – రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవల కింద విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. వెబ్ క్యాస్టింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని













అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, నోడల్ అధికారులు సునంద, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణార్థం రాజ శ్యామల యాగం

**- 108 మంది వేద పండితులతో యాగం నిర్వహణ**

**- బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్**







సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్య యాదవ్, రేణుక దంపతులు సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణార్థం నవ చండీ సహిత రాజ శ్యామల యాగం ను కుటుంబ సమేతంగా మంగళవారం గాంధీనగర్ లోని స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. యాగ నిర్వహించేందుకు 108 మంది వేద పండితులు హాజరై శ్రీ రాజశ్యామల మాతంగేశ్వరి అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. వేద మంత్ర ఉచ్చరణ తో పాటు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా గోపూజ, గురు ప్రార్థన, మహా సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్విగ్వరణం, యాగశాల సంస్కారం, సహస్ర మోదక గణపతి హోమం పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిత్యాది నవగ్రహ హోమం, నవాక్షరీ మూలమంత్ర



జప అనుష్ఠానము, త్రైలోక్య మోహన గౌరీ హోమం, చండీ సప్తశతి పారాయణములు, చతుర్వేద పారాయణములు, రుద్ర హోమం, శ్రీ రాజ శ్యామల మాతంగేశ్వరి హోమం, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు చేపట్టారు. పూజా కార్యక్రమాలకు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలు కలిగి ఉండి, నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గం ప్రస్తుతం పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం వేద పండితులకు వస్త్ర దానం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. పూజా కార్యక్రమాలలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ధరావత్ నీలాబాయి లింగా నాయక్, అన్నేపర్తి రాజేష్, బిఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎన్నికలలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకం

**- జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా**







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం నాడు కలెక్టరేటు మీటింగ్ హాలులో భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ ఆఫీసర్లకు ఈవిఎం యంత్రాలపై, కమీషనింగ్ చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుండి సెక్టార్ ఆఫీసర్లకు క్వాసి జుడిషియల్ పవర్స్ వర్తిస్తాయని, సెక్టార్ ఆఫీసర్లకు జిపిఎస్ తో కూడిన వాహన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 23 న కమీషనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కమీషనింగ్ లో బ్యాలెట్ పేపర్ ను అమర్చడం, ఓటింగ్ ప్రక్రియను పరిశీలించుకోవడం జరుగుతుందని తెలిపారు. సెక్టార్ ఆఫీసర్లు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, ది ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగ అవకాశం

**- జనరల్ అబ్జర్వర్ సిఎన్.మహేశ్వరన్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): భారత ఎన్నికల కమీషన్ 80 సంవత్సరములు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించిన దృష్ట్యా మంగళవారం నాడు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సిఎన్.మహేశ్వరన్ ఆలేరు నియోజక వర్గం సంబంధించి కొలనుపాక ఎస్సి.కాలనీలో, కొలనుపాక రోడ్ పోచమ్మ గుడి వద్ద హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి భువనగిరి మండలం, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ పరిశీలించారు.

# అభివృద్ధికి ఓటేద్దాం అరాచక శక్తులను ఓడిద్దాం

**- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**









ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజు ఉదయం తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని ఇంజాపూర్ , మునగనూర్, తొర్రూర్, బ్రాహ్మణ పల్లిలలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించి ప్రసంగించారు. గత తొమ్మిది ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక నూతనంగా ప్రవేశపెట్టిన సౌభాగ్య లక్ష్మి పథకం ప్రతి పౌరుడికి 5 లక్షల ఉచిత బీమా విడతల వారీగా 5000 వరకు పెన్షన్ పెంపు, 400కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు పెంపు వంటి పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు. అభివృద్ధి పనులు చేసే వారికి ఓటు వేయాలని అరాచకాలు చేసే వారిని ఓడించాలని అన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ద్వారా ఆడపిల్లల వివాహాలకు కేసీఆర్ తోడుగా నిలిచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంటు కోతలు, నీటి కష్టాలు, రైతుల ఆత్మహత్యలు, అభివృద్ధి నిరోధకులు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం ఇస్తే రాజ భోగాలు అనుభవించె వారె తప్ప అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అభివృద్ధి నిరోధకులు గా మిగిలిపోయారని అలాంటి వారు అధికార దాహంతో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను గందరగోళం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అలాంటి వారితో అప్రమత్తంగా ఉండాలని ఓటువేసే ముందు నిత్యం తమ కండ్ల ముందు ఉన్న అభివృద్ధిని చూసి ఆలోచించి అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని మంచి చేస్తున్న ప్రభుత్వాన్నే మళ్ళీ కొనసాగించేందుకు కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# స్వీప్ ప్రచార కార్యక్రమలు ప్రారంభం

**- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- నోడల్ అధికారి బి.నాగిరెడ్డి**









భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): పోలింగ్ రోజున యువత పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొనాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఎన్నికలలో యువత భాగస్వామ్యం కావాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్, స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి బి.నాగిరెడ్డి అన్నారు. సాధారణ ఎన్నికల సందర్భంగా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఓటరు అవగాహన, చైతన్యంపై విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించే క్రమంలో ఎన్నికల కమీషన్ సి -విజిల్ యాప్ ప్రవేశపెట్టిందని, ఎన్నికలలో ఎక్కడైనా నిబంధనలను అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, నగదు, మద్యం పంపిణీ, ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీ, అసత్య వార్తలను ప్రసారం చేయడం, కుల మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఓటర్లను బెదిరించడం తదితర ఉల్లంఘనల పట్ల ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాలలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల ఫిర్యాదులకు 1950 నెంబరుకు కూడా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పాపిరెడ్డి, వివిధ డిగ్రీ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అనధికార కోతలు.. రైతుకు వ్యథలు



సిద్దిపేట: జిల్లాలో అనధికార విద్యుత్తు కోతలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాగుకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో యాసంగిలో రైతులు పంటలు వేశారు. తీరా అనధికారికంగా కోతలు పెడుతుండటంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. నాలుగైదు రోజులుగా సరఫరాలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాత్రి 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అధిక లోడు కారణంగా మధ్యలో గంట, రెండు గంటలపాటు అనధికార కోతలు విధిస్తున్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార సముదాయాలకు యథావిధిగా సరఫరా చేస్తున్నారు. విద్యుత్తు సమస్యకు తోడు మొగిలి పురుగులతో పంటలకు నష్టం వాటిల్లనుందని రైతులు అంటున్నారు. జిల్లావ్యాప్తంగా 5.25 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 1.54 లక్షలు వ్యవసాయానివే. జిల్లాలో 3 లక్షల ఎకరాలకుపైగా వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయలు సాగు చేశారు. రోజువారీగా 7.6 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతోంది. కొన్ని రోజులుగా వాడకం ఎక్కువైంది. వ్యవసా యం, గృహ, వ్యాపార, పరిశ్రమలకూ వినియోగం ఎక్కువ కావడంతో లోడ్ తగ్గించేందుకు అధికారులు అనధికార కోతలు విధిస్తున్నారు. మూణ్నాలుగు రోజులుగా మధ్యాహ్నం వేళ ఇబ్బందులు తప్పడం లేదు. యాసంగిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయ పంటలకు ప్రస్తుతం అధిక నీరు అవసరమవుతోంది. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు చివరి దశలో ఉన్నాయి. రెండ్రోజులుగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్ర వరకు కోత విధిస్తున్నారు.

# కీలక నిర్మాణాలపై ప్రధాన దృష్టి!




సంగారెడ్డి:గోదావరి జలాలను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని పొలాలకు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల నిర్మాణాలను చేపడుతోంది. గతేడాది ఫిబ్రవరి 21న సీఎం కేసీఆర్ నారాయణఖేడ్‌లో ఈ పథకాలకు శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు తాగడానికే ఇబ్బందులు పడిన ప్రాంతంలో త్వరలోనే గోదావరి జలాల సవ్వళ్లు వినిపించనున్నాయని ఆయన స్పష్టం చేశారు. రూ.4,427 కోట్ల అంచనా వ్యయంతో అందుబా టులోకి తేనున్న ఈ ఎత్తిపోతల ద్వారా నాలుగు నియోజకవర్గాలోని 3,90,417 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఇటీవల బడ్జెట్లో కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.2,650 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా రెండు ఎత్తిపోతలకూ నిధులు వస్తాయని ఆ శాఖ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్ తెలిపారు. సింగూరు నుంచి నీటిని తోడి సాగుకు అందించనున్నారు. ఇందులో పంప్‌హౌజ్‌ల నిర్మాణమే కీలకమని అధికారులు చెబుతున్నారు. తొలుత వీటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడంపై దృష్టి సారిస్తున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల కోసం జహీరాబాద్ మండలం హోతి(కె), బసవేశ్వరకు మనూరు మండలం బోరంచ వద్ద వీటిని నిర్మించనున్నారు. ప్రధాన కాలువతో పాటు పంప్‌హౌజ్‌ల పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన భూమిని సేకరించేలా నోటిఫికేషన్ ఇచ్చారు. హోతి(కె)లో 46ఎకరాలు, బోరంచ వద్ద 40 ఎకరాలు తీసుకునేలా ఈ ప్రక్రియ పూర్తి చేశారు. భూసేకరణ చట్టం- 2013 ప్రకారమే రైతులకు పరిహారం ఇస్తామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ రెండు చోట్ల నోటిఫికేషన్ ఇచ్చినా.. ఇంకా భూమిని సేకరించలేదు. త్వరలోనే రైతులకు పరిహారమిచ్చి సేకరిస్తామంటున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల కోసం జహీరాబాద్ మండలం హోతి(కె), బసవేశ్వరకు మనూరు మండలం బోరంచ వద్ద వీటిని నిర్మించనున్నారు.

# ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం

- హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో నటన
- 2018లో యుద్ధం చేయాలని కత్తి చేతికిస్తే అస్త్రసన్యాసం చేసిన సుధీర్‌రెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలకే దిక్కు లేదు..ఇంకా కొత్త పథకాలా..?
- గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే రావనే బీజేపీని గెలిపించిన ఎల్‌బీనగర్ ప్రజలు
- ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి











ఎల్బీనగర్, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేళ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు గుర్తుకొచ్చారని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు అనేక డ్రామాలాడతారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఇనాళ్లు గుర్తుకు రాని జాబ్ క్యాలెండర్ ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేసీఆర్ పేర్కొనడం బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిరదనడానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు కేటీఆర్ డ్రామాలు తారాస్థాయికి చేరాయన్నారు. ఓటమి భయంతో యూట్యూబ్ ఛానళ్ల కోసం వంటలు చేయడానికి, విద్యార్థుల వద్దకు వెళ్లి ఫోటో షూట్లు చేయడానికి పరిగెడుతున్నారన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను నట్టేట ముంచిన కేటీఆర్ సంగనాచి మాటలను నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలనే నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం యొక్క 2023 మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆచరణకు సాధ్యం కాని అంశాలను మ్యానిఫెస్టోలో పేర్కొన్న బీఆర్ఎస్ 18 ఏళ్ల నిండిన యువతులకు నెలకు మూడు వేలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. డబుల్ బెడ్ రూంలు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల సంగతి ఏంమైందని ప్రజలు ఓట్ల కొరకు వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని సూచించారు. నిరుద్యోగ భృతి సంగతి ఏమైందో కేటీఆర్ చెప్పాలన్నారు. గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే పాలు రావనే సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టే ఎల్బీనగర్ ప్రజలు కేసీఆర్ అభ్యర్థులను గత ఏ ఎన్నికల్లో గెలిపించలేదని, ఇప్పుడు గెలిపించడానికి సిద్ధంగా లేరన్నారు. మొగులులో చెట్టు పెట్టి నీళ్లు పోస్తే పండ్లు రావనే సంగతి ఎల్బీనగర్ ప్రజలకు తెలుసు కాబట్టి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 11కు 11 డివిజన్‌లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ఉద్యమ పురిటి గడ్డ అయిన ఎల్బీనగర్‌లో కేసీఆర్ పార్టీ ఎప్పుడూ విజయం సాధించలేదన్నారు. కత్తి వేరే వాళ్లకు ఇచ్చి యుద్ధం సుధీర్‌రెడ్డిని చేయమంటే బాగుండదనే ఉద్దేశంతోనే ఎల్బీనగర్ ప్రజలు 2018లో టీఆర్ఎస్ అభ్యర్థిని ఓడిరచి, ప్రజాకూటమి మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుధీర్‌రెడ్డిని గెలిపించారన్నారు. కానీ, సుధీర్‌రెడ్డి మాత్రం నియోజకవర్గ ప్రజలను మోసం చేసి, పదవుల కోసం, అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అస్త్రసన్యాసం చేసి అధికార పార్టీకి అమ్ముడుపోయాడన్నారు. 2018లో ఎల్బీనగర్ ప్రజలు కత్తి ఇవ్వని టీఆర్ఎస్ అభ్యర్థికి కత్తి ఇచ్చి యుద్ధంలో గెలిపిస్తే, గెలిచిన సుధీర్‌రెడ్డిని అంగట్లో సరుకు మాదిరిగా కొనుక్కుని, ఆ ఇద్దరినీ పక్కన పెట్టుకుని, ఇప్పుడు సుధీర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలనే కేటీఆర్ మాటలను చూసి ఎల్బీనగర్ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తాము ఏం చేసినా, ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉన్న కేటీఆర్‌కు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్లీ ఆ తీర్పే పునరావృతమవుతుందన్నారు.

కేసీఆర్ కుటుంబం పాలిట అంకుశం బీజేపీ : ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి నిరంకుశ, కుటుంబ, గడీల పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబ కబంధ హస్తాల నుండి బయట పడతారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్‌ను తరిమికొట్టడం తథ్యమని ఏవీయన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబం పాలిట అంకుశం బీజేపీ అనే స్థిర అభిప్రాయంతో ప్రజలు ఉన్నారన్నారు. యావత్ నిరుద్యోగ సమాజం బీఆర్ఎస్ పట్ల ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తుందని, నిరుద్యోగులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ తప్పక విజయం సాధిస్తుందన్నారు. హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా కేటీఆర్ తీరు : మొద్దు లచ్చిరెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ తీరు హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా ఉందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబానికి నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. ఉద్యోగం లేదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న యువతి పట్ల అవాకులు, చవాకులు పేలిన కేటీఆర్ ఆ తర్వాత తన అధికార బలంతో తిమ్మిని బమ్మి చేశాడన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు ఏవిధంగా మర్లబడ్డారో, ఇప్పుడు కేసీఆర్ కుటుంబంపై కూడా అదేవిధంగా మర్లబడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని డ్రామాలు ఆడినా, వారికి ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలనే స్థిర నిశ్చయంతో ఎల్‌బీనగర్ ప్రజలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు జిల్లాకు అదనంగా కేటాయించిన 384లు,బ్యాలెన్స్ బ్యాలెట్ యూనిట్ లు 384 మొత్తం 768 బ్యాలెట్ యూనిట్‌ల కు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం కు 359 బ్యాలెట్ యూనిట్ లను, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కు 325 బ్యాలెట్ యూనిట్ లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించిన నాయకులు



ఆలేరు, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ సోమవారం మండలంలోని గుండ్ల గూడెం, మదనపల్లి, కొలనుపాక గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసి బిర్లా ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అమృతం నర్సింలు, నాయకులుఒగ్గు సంపత్, ఐల సాయికుమార్, జూకంటి శ్రీను, అమృతం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణానికి హైదరాబాద్ మోరిల నీళ్లు తాగునీరుగా ఇచ్చిన పాపం కాంగ్రెస్ పార్టీదే

- గిరిజనులకు గిరిజన బంధు
- ఆటో డ్రైవర్లకు ఫిట్నెస్ రద్దు
- సూర్యాపేట లో పారిశ్రామిక పార్క్
- జగదీష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి
- ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్









సూర్యాపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ 21(తీన్మార్ న్యూస్): పట్టణానికి హైదరాబాద్ మోరిల నీళ్లు తాగునీరుగా ఇచ్చిన పాపం కాంగ్రెస్ పార్టీదేఅని సిఎం కేసిఆర్ ధ్వజమెత్తారు. సూర్యాపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, మంత్రి జగదీశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. గిరిజనులకు గిరిజన బంధు, ఆటో కార్మికులకు ఫిట్నెస్ రద్దు చేస్తామని జగదీష్ రెడ్డిని భారీ మెజార్ తో గెలిపించాలని కోరారు. దశాబ్దాల తరబడి మూసీ మురికి నీళ్లు తలించిన పాపం కాంగ్రెస్ దే అన్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు చాలా అహంకారంతో మాట్లాడుతున్నారు అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. పండవెట్టి తొక్కుతాం అన్నోళ్లేనా నల్లగొండ శాసకులు..? ఎంతకాలం వీళ్ల రాజ్యం సాగుతది..? అని కేసీఆర్ నిలదీశారు. ఇదే జిల్లాలో మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ నీళ్లు తాగించి, లక్షా 50 వేల మంది బతుకులను కరాబ్ చేశారు ఈ కాంగ్రెస్ నాయకులు అని విరుచుకు పడ్డారు. నా కంటే దొడ్డుగా, ఎత్తుగా ఉన్నోళ్లు చాలా మంది ఉన్నారు. మరి ఎందకు చేయలేదు వారు. ఎందుకు ఆలోచించలేదు. కనీసం మంచినీళ్లు ఎందకు ఇవ్వలేదు. ఇవాళ బ్రహ్మాండంగా పాలేరు నుంచి పాలలాంటి నీళ్లు వస్తున్నాయి. నాగార్జున సాగర్ కింద టేయిల్ పాండ్ నుంచి మంచినీళ్లు వస్తున్నాయి. ఈ మంచినీళ్లు కూడా ఇయ్య చేతకాని కాంగ్రెస్ నాయకులు అడ్డం పొడవు మాట్లాడుతున్నారు. చాలా అహకంరాతో మాట్లాడుతున్నారు అని కేసీఆర్ మండిపడ్డారు. నిన్న రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. నేను నకిరేకల్ పోతే అక్కడ చెప్తున్నారు. మేం గెలిచిన తెల్లారి బిడ్డా మిమ్మల్ని రోడ్డు మీద పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడుతున్నారు. ఈ అహంకార నాయకులు, ఈ డబ్బు మదం ఉన్నోళ్లు వీళ్లేనా నల్లగొండ శాసకులు..? ఇది ఎర్ర జెండాలు ఎగిరిన గడ్డ.. కమ్యూనిస్టు ఉద్యమాలు నడిచిన గడ్డ. భీంరెడ్డి నర్సింహారెడ్డి లాంటి మహానీయులు పని చేసిన గడ్డ. ఈ గడ్డ మీద ఈ దుర్మార్గుల ఆగడాలు ఏంది..? వీళ్లు ఎంతవరకు చేస్తరు..? ఎంతకాలం వీళ్ల రాజ్యం సాగుతది..? మీరు ఆలోచన చేయాలి. ఇది మీకు చాలా డేంజర్, పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంటది అని కేసీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభ కు పోటెత్తిన జనం 58 ఏళ్లు మనల్ని ఏడిపించిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాయేందో రత్నం మేదో మనం గుర్తించాలన్నారు. తల రాత ను మార్చే ఓటు ను జాగ్రత్తగా వినియోగించాలి అన్నారు. మేధో మధనం చేసి తెలంగాణను బాగు చేసుకున్నాం అన్నారు.
తెలంగాణ లో నీటి పన్నులు లేవు అన్నారు. తుంగతుర్తి సూర్యాపేటలో నీళ్లు లేక నాలుగు దశాబ్దాలుగా కోసపడిన ప్రజలకు కాలేశ్వరం వరంగా మారిందన్నారు. ఏడాదిలో పది నెలలు కాలువలు నిండుగా పారుతున్నాయన్నారు. ధాన్యం అందించడంలో పంజాబ్ ని అదిగమించాం అన్నారు. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది అన్నారు. జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి నల్లగొండ జిల్లాలో గతం లో ఏ మంత్రి అయినా చేసిండా అంటూ ప్రశ్నించారు. 30 వేల కోట్లతో థర్మల్ పవర్ ప్రాజెక్టును తీసుకొచ్చింది జగదీష్ రెడ్డి నే అన్నారు. జగదీష్ రెడ్డికి ఓటు వేస్తే మెజార్టీ పెరుగుతదన్న కేసిఆర్, బిజెపికి ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్టే అన్నారు. సూర్యాపేట మరింత అభివృద్ధి జరగాలంటే జగదీష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అన్నారు. జగదీష్ రెడ్డిని గెలిపిస్తే మరోసారి మంచి స్థానం లో ఉంచుతా అన్న కేసీఅర్ ఇన్ డైరెక్ట్ గా మరోసారి మంత్రిని చేస్తా అంటూ సంకేతం ఇచ్చారు. సూర్యాపేట అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గంగలో కలపండి అంటూ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ కు ఓటేస్తే అగమవుతామని అన్నారు. గిరిజన బిడ్డలకు కళ్ళలో బిఆర్ఎస్ పార్టీ కళ్ళ లో పెట్టి చూసుకుంటుందన్నారు. రాబోయే ప్రభుత్వం లో వారి కి గిరిజన బంధు తీసుకువస్తాం అన్నారు. ఆటో కార్మికులకు ఫిట్ నెస్ చార్జీలు రద్దు చేస్తాం అన్నారు. మళ్లీ జగదీష్ రెడ్డి ని గెలిపిస్తే సూర్యాపేటకు పారిశ్రామిక పార్క్, ఐటీ పరిశ్రమ విస్తరణ, నల్లచెరువు నెక్లెస్ రోడ్, టూరిస్ట్ జంక్షన్ గా సూర్యాపేట ను తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ శాసన సభ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, మంత్రి జగదీశ్ రెడ్డి, ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కాసోజు శంకరమ్మ, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జు దీపికా యుగంధర్ రావు, వైస్ ఛైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, తదితరులు ఉన్నారు.



## పారుపల్లిలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



రాజాపేట, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): మండలంలోని బిఆర్ఎస్ పారుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గిరెడ్డి దామోదర్ రెడ్డి ఐలన్న సేవలను గుర్తించి మంగళవారం మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో పారుపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పార్టీ వీడరంతో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టే అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సీతాల వీరయ్య, మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు జూకంటి ప్రవీణ్, తదితరులున్నారు.

## నిలిచిన క్యాథ్‌ల్యాబ్ సేవలు

ఖమ్మం:జిల్లా సర్వజన ఆస్పత్రిలో క్యాథ్‌ల్యాబ్ సేవలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. యూపీఎస్ గదిలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ సంఘటనలో బ్యాటరీలు కాలిపోయి ముద్దలా మారాయి. పొగలు కమ్ముకొని వాసన రావడంతో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తమై ముఖ్యమైన పరికరాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం 34 బ్యాటరీల్లో 18 కాలిపోయినట్లు అధికారులు గుర్తించారు. వాటిని పునరుద్ధరించే వరకు సేవలను కొనసాగించే పరిస్థితి లేదని తేల్చారు. హృద్రోగ సమస్యలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం ఏడాది కిందట ఇక్కడ క్యాథ్‌ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించింది. అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో గుండె నాళాలు మూసుకుపోయినవారికి ఆరోగ్యశ్రీ కింద స్టంట్స్ అమర్చడం,యాంజియోగ్రామ్ వంటి చికిత్సలు చేస్తున్నారు. ఖమ్మం, సూర్యాపేట,మహబూబాబాద్, భద్రాద్రి జిల్లా వాసులకు ఇక్కడ వైద్యం అందిస్తున్నారు. అకస్మాత్తుగా యూపీఎస్ విభాగంలో షార్ట్ సర్క్యూట్ జరిగి బ్యాటరీలు పూర్తిగా పాడైపోవడంతో సేవలకు ఆటంకం ఏర్పడింది. దీంతో అత్యవసర సేవలు అవసరమైన హృద్రోగ బాధితులను మమత ఆస్పత్రి, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ సీతారాం తెలిపారు.

# ఇబ్రహీంపట్నం గడ్డమీద బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**– బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్రఅధ్యక్షులు కొప్పు బాషా**
**– మచ్చలేని నాయకుడు నోముల దయానంద్ గౌడ్**

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజు యాచారం మండలంలోని మొండి గౌరెల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మంథన్ గౌరెల్లి, మాల్, తమ్మలోని గూడ, కొత్తపల్లి, తక్కళ్ళపల్లి, మేడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలో భాగంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను, సామాన్యులను దృష్టిలో ఉంచుకొని మానిఫెస్టో రూపొందించిందని, విద్యా వైద్యానికి పెద్ద పీట వేసిందని అన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఈ తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అవినీతి మొత్తం బయటపడు తుందని తెలిపారు. ఈ బీఆరెస్ ప్రభుత్వంలో నీళ్లు లేవు, నిధులు లేవు నియామకాలు లేవు బీఆరెస్ నాయకులు బీఆరెస్ కి ఓటు వేయకపోతే పెన్షన్ రాదని, రైతుబంధు ఆపేస్తామని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మానిఫెస్టో లో రూపొందించిన అంశాలన్నింటిని అమలుపరుస్తామని తెలిపారు. రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొప్పు బాషా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎలుగుబంటి జొరబడిందని,అది భూముల్ని మింగేస్తుందని తెలిపారు. మూడుసార్లు అవకాశమిస్తే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఏ అభివృద్ధి చేయలేదని, అందుకే నియోజక వర్గంలో ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గతంలో అధికారంలో ఉన్నప్పుడు మలక్పేట నుండి పెద్దఅంబార్పెట్ వరకు భూముల్ని కొల్లగొట్టాడని విమర్శించారు. మచ్చలేని నాయకుడైన నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించు కుందామని విజ్ఞప్తి చేశారు. యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ యాచారం మండలంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరిగిందని అన్నారు. మంచిరెడ్డికి



నియోజకవర్గంలో జనాల గోసలు తెలియవని, భూముల సర్వే నెంబర్లు మాత్రం మొత్తం తెలుసని ఎద్దేవా చేశారు. ఈసారి కాంగ్రెస్, బీఆరెస్ పార్టీలకు బుద్ధి చెబుతావమని, బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. నోముల దాయనంద్ గౌడ్ కి ఓటు వేసి ఇబ్రహీంపట్నం గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేద్దామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, పోరెడ్డి నర్సింహా రెడ్డి, బూర మల్సూర్ గౌడ్, అంజయ్య యాదవ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయక్, ఎంపీపీ కొప్పు సుకన్య భాషా, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, ఉపసర్పంచులు మేకల యాదగిరి రెడ్డి, పోలేపల్లి వినోద్, బిజెవైయం జిల్లా కార్యదర్శి మారగోని శేఖర్, అధికార ప్రతినిధి దొంతగోని నరేందర్, మండల కోశాధికారి గుడుగుంట్ల రామకృష్ణ, దొంతగోని యాదయ్య, దేరంగుల గణేష్, గెనమోని సురేష్,పెద్దులు, బొంగు రఘు గౌడ్, ప్రేమ్ కుమార్, గార్ల వెంకటయ్య, నారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బినగర్ బీజేపి కి ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ మద్దతు

**– ప్రకటించిన రాష్ట్ర కమిటీ**





ఎల్బినగర్, నవంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎల్బినగర్ బీజేపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కి వివిధ సంఘాల నుండి మద్దతూ లభిస్తుంది. ఈ నియోజకవర్గం లో ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు బుర్ర రాము గౌడ్, చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం, తెలంగాణ అధ్యక్షులు కురుపతి శ్రీనివాస్ లు బిజెపి కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థల, విద్యా దోపిడీకి మధ్యతరగతి ప్రజలు విలవిల లాడుతున్నారు. విద్యా దోపిడీని అరికట్టాలని బీజేపీ పార్టీ మానిఫెస్టో లో ప్రవేట్ విద్యా సంస్థల ఫీజుల నియంత్రణ పైన తగిన చర్యలు తీసుకుంటామని మానిఫెస్టో లో పొందుపరిచినందుకు బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కి సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్నామని, ప్రచారం కూడా చేస్తామని అన్నారు. శ్రీ చాత్తాద వైష్ణవ సంఘం తెలంగాణ అధ్యక్షులు కురుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంఘం ఓట్లు 5000 వేలు వున్నాయని, మేమంతా ఒకతాటి పైననే వున్నామని బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కి సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్నామని తెలిపారు. గడ్డిఅన్నారం డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాలు స్వచ్ఛందంగా మద్దత్తు ప్రకటించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యాపారం చేసారు, ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి టీచర్ పోస్ట్ లు భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు. ప్రవేట్ పాఠశాల యాజమా న్యాలకు తొత్తుగా మారారని, బీజేపీ అధికారంలోకి వస్తే ప్రవేట్ విద్యా సంస్థల పైన నిగా పెడతాం ఫీజుల పైన ప్రభుత్వం నియంత్రణ విధించి కట్టడి చేస్తామని అన్నారు. చాత్తాద శ్రీ వైష్ణవ సంగానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్, మహేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో.. కాల్వ కట్టలు?

నేరేడుచర్ల,:ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన స్థలాల కబ్జా యథేచ్ఛగా సాగుతున్నా.. ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో ఫత్తేపురం ఆర్–8 ఎత్తిపోతల పథకం పక్కన ఎడమ కాల్వ కట్ట స్థలాన్ని చదును చేసి, మడులుగా మార్చి సాగర్ ఎడమ కాల్వకు పైప్‌లైన్లు వేసి సాగుకు సిద్ధం చేశారు. ప్రభుత్వం సాగర్ ప్రధాన కాల్వతో పాటు మేజర్లకు బౌండరీలు గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గతేడాది నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. దీనికి సంబంధించి కొన్నిచోట్ల మార్కింగ్ సైతం ఇచ్చారు. ఒకరిని చూసి ఒకరు కాస్త వెడల్పుగా ఉన్న చోట ఆక్రమణలు జరిపి వరి సాగు చేపడుతున్నారు. ఎడమ కాల్వకు ఇరువైపులా కట్టలతో పాటు కొన్ని చోట్ల విశాలంగా స్థలాలు వదిలారు. ఆ స్థలాలను వినియోగించేవారు చాలా చోట్ల ఆక్రమించడంతో కట్టల పరిధి సైతం తగ్గిపోతోంది. కాల్వ కట్టల వెంట నిల్వ ఉంచిన ఎత్తయిన మట్టి గుట్టలు కాస్తా కనుమరుగై పోతుండటంతో భవిష్యత్తులో కాల్వ కట్టలకు గండ్ల ముప్పు పెరగనుంది. ఇదే పంచాయతీ పరిధిలో సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ స్థలాలు సైతం ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయి. మేడారం శివారులోనూ కాల్వ కట్టల ఆక్రమణ ఎక్కువగా ఉంది. జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్–3 కాల్వను నేరేడుచర్ల పట్టణంలో ఓ వైపు కట్ట రెండు, మూడు కిలోమీటర్ల మేర పూర్తిగా ఆక్రమించేశారు.



దీనికి తోడు పట్టణవాసులు కాల్వలో వ్యర్థాలు పోస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలలో కాల్వకట్టల ఆక్రమణలపై పలుసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఆక్రమణలకు గురవుతున్న స్థలాన్ని రెవెన్యూశాఖ హరితహారం, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం ఏడెకరాల వరకు గ్రామపంచాయతీకి అప్పగించింది. ఈ ఆక్రమణలను వారే నిలువరించాల్సి ఉంటుంది. సాగర్ ఎడమ కాల్వ స్థలాలను ఆక్రమిస్తున్న విషయం వాస్తవమే. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇస్తే తప్ప వీటిని ఆపలేని పరిస్థితి. చాలా చోట్ల ఇప్పటికే కాల్వ స్థలాల ఆక్రమణలు జరిగాయి. ఫత్తేపురం వద్ద జరుగుతున్న ఆక్రమణలను నిలువరిస్తాం.

# చిరు వ్యాపారుల బతుకుల్లో ఆర్థిక వెలుగు



వనపర్తి, :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పురపాలికల్లోని వీధి వ్యాపారుల అభ్యున్నతికి పెద్దపీట వేయడంతో వారిలో భరోసా పెరిగింది. వేలకు వేల రూపాయల అద్దెలు, రూ.లక్షల్లో అడ్వాన్సులు చెల్లించలేక రహదారుల వెంట చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఆర్థికంగా మరింత చేయూతనిచ్చేందుకు కేంద్రం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటా యించింది. మూడేళ్ల క్రితం కొవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రోజూ ఫుట్‌పాత్‌లపై కూర్చుని చిరు వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారుల జీవితాలు ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ను ఓడించాలి

**– సూర్యాపేటకు చేరుకున్న నిరుద్యోగ చైతన్య యాత్ర**
**– టిఆర్ఎస్ హయాంలో నిరుద్యోగం**
**– ఉద్యోగాలు వేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో నిరుద్యోగుల బ్రతుకులు మారలేదని, కేసీఆర్ ఫామ్ హౌస్ కు తరలి కొట్టాలని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించాలని నిరుద్యోగ ఐకాస నాయకులు బాల లక్ష్మీ, జనార్ధన్ పిలుపునిచ్చారు. ఈనెల హైదరాబాదులోని గన్పార్కు దగ్గర 15 తారీఖున నిరుద్యోగ చైతన్య యాత్ర ప్రారంభమైందని ఆరో రోజున మంగళవారం రాత్రి సూర్యాపేట కు చేరుకోవడంతో నిరుద్యోగ జేఏసి జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. నిరుద్యోగ చైతన్య యాత్రకు పట్టణ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు సంఘీభావం ప్రకటించిమాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో ఉద్యోగాల గురించి ఒక మాట కూడా మాట్లాడలేదని, జాబ్ క్యాలెండర్ కనీసం కూడా ప్రకటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ మేనిఫెస్టోలో రిలీజ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ ఉద్యమం కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క నిరుద్యోగున్ని ఆదుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ హయాంలో పేపర్ లీకేజీ, ఉద్యోగాల భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చారు తప్ప నిరుద్యోగులకు ఒరిగింది ఏమీ లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి కంకణ బద్ధులై నిరుద్యోగ చైతన్య యాత్రను ప్రారంభించామని, ప్రతి ఒక్క నిరుద్యోగులకు ఓటు అనేది వజ్రాయుధం లాంటిది, ఓటును సరైన వ్యక్తికి వేయకపోతే మన భవిష్యత్తులో పురోగతి ఉండదని, తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇంటికో ఉద్యోగం అని నమ్మించి విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకుంటే విద్యార్థుల జీవితాలను జీతగాళ్ల కన్నా హీనంగా తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలకు పట్టణాలకు ఏ మొహం పెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు వెళుతున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ వికాస నాయకులు మహేష్, ఇందిరా వేణు, రావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బైరు శైలేందర్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అంజలి, ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పేరు కనిపిస్తే.. మళ్లీ విక్రయం !



నాగర్‌కర్నూల్:ధరణి రాక ముందు భూముల రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత మ్యుటేషన్ చేయించుకోకపోతే ఆ భూములన్నీ మళ్లీ ధరణిలో పాత పేర్లపైనే కనిపిస్తున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు ఆయా భూములు తమవే అంటూ మళ్లీ అమ్ముకుంటున్నారు. భూముల ధరలు పెరగటంతో అనేక వివాదాలకు దారి తీస్తున్నాయి. ధరణిలో పాత యజమానుల పేర్లు వస్తున్నా.. తహసీల్దార్లు ఏమి చేయలేకపోతున్నారు. బాధితులు సంప్రదిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచిస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహించే ప్రజావాణికి సైతం 90 శాతం దరఖాస్తులు భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయి. కోర్టులకు వెళ్లిన సర్వే నంబర్లన్నింటికి ధరణిలో ఎలాంటి లావాదేవీలు జరుపకుండా నిలిపివేస్తున్నారు. దీంతో చాలా మంది రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం రోడ్డులో రమేశ్ 1.20 ఎకరాల భూమిని ధరణి రాకముందు కొనుగోలు చేశారు. మ్యుటేషన్ చేయించుకునే సమయంలోనే ధరణి వచ్చేసింది. ధరణిలో రమేశ్‌కు అమ్మిన వ్యక్తి పేరు కనిపించింది. దీంతో ఆ భూమిని పాత యజమాని మళ్లీ ఇతరులకు అమ్ముకున్నాడు. ఆ భూమి విలువ ప్రస్తుతం రూ.40లక్షలు. దీంతో రమేశ్ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. నాగర్‌కర్నూల్ మండలం నాగనూల్ శివారులో మధుసూదన్ 1.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మ్యుటేషన్ చేయించుకోలేదు. ఆ తర్వాత అతను మ్యుటేషన్‌కు వెళ్లే సరికే ఆ భూమి ఇద్దరి చేతులు మారింది. దీనికి పక్కనే ఉన్న ఆరు ఎకరాల భూమి ఇదే సర్వే నంబరు కావడం, ఎకరా భూమి రూ.40లక్షలకు పైగా ఉండటంతో వివాదాస్పదమైంది. నిత్యం ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. కొల్లాపూర్, కొడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో ధరలు పెరగటంతో గతంలో అమ్మిన వారే ధరణిలో తమ పేర్లు వచ్చాయనే నెపంతో మళ్లీ అమ్ముకున్న సంఘటనలు 10 వరకు ఉన్నాయి. అవన్ని ఇప్పుడు కోర్టు వివాదంలో నడుస్తున్నాయి. ధరణి కంటే ముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు ధరణిలో పాత పేర్లే వస్తే పెండింగ్ మ్యూటేషన్ కింద దరఖాస్తులు చేసుకోవాలి. అప్పటికే ధరణిలో పేరు ఉన్న వ్యక్తి నిజాయతీ తప్పి లావాదేవీలు జరిపితే కోర్టుకు వెళ్లాల్సిందే. న్యాయస్థానం ద్వారా ఆదేశాలు తెచ్చుకొని అమలు చేసుకోవాలి. ఇప్పుడు అలాంటివి సరిచేయటానికి తహసీల్దార్ల వద్ద ఎలాంటి అధికారాలు లేవు. కొన్ని చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. తమ పరిధిలో ఉన్నవి చాలా వరకు భూముల సమస్యలను పరిష్కరిస్తున్నాం. కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటేనే పెండింగ్‌లో ఉంటున్నాయి.

# వరుస కడుతున్న వలస కూలీలు



మోర్తాడ్, : పసుపు పంట వచ్చిందంటే ఆర్మూర్ డివిజన్ ఒక కళ సంతరించుకుం టుంది. ఈ ప్రాంతం లో పసుపు పంటను రైతులు అధికంగా పండించడమే అందుకు కారణం. పసుపు పంట చేతికి వచ్చిందంటే పసుపు తవ్వకం నుంచి మార్కెట్‌కు తరలించే వరకు కూలీల అవసరం ఉంటుంది. పసుపు తవ్వకాల నుంచి ఉడకబెట్టేం దుకు మహారాష్ట్ర నుంచి కూలీలు ఈప్రాంతానికి తరలివస్తారు. మహారాష్ట్రలోని నాందేడ్‌తోపాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో కూలీలు డిసెంబర్ మాసంలోనే ఇక్కడికి వస్తారు. మా ర్చి వరకు ఇక్కడే ఉంటారు. దాదాపు మూడు వేలకు పైగా కూలీలు మహారాష్ట్ర నుంచి ఇక్కడికి తరలివస్తారని అంచనా. పసుపు తవ్వకాల నుంచి పసుపును మార్కెట్‌కు తరలించే వరకు వివిధ రకాల పనుల కోసం మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ జిల్లాకు దాదాపు మూడు వేలకు పైగా కూలీలు ఏటా తరలివస్తుంటారు. ఇక్కడి ప్రాంత రైతులతో సమాచారాన్ని అందుకొని కుటుంబాలతోసహా తరలివచ్చి నాలుగు నెలలపాటు ఇక్కడే ఉంటారు. పసుపు ఆవిరిపట్టే యంత్రాలు కలిగి ఉన్న రైతులు కూలీల గ్యాంగులను ఇక్కడికి రప్పిస్తారు. ఒక్కో గ్యాంగ్‌లో ఎనిమిది నుంచి పది మంది వరకు ఉంటారు. ఈవిధంగా ఆర్మూర్ డివిజన్‌లో దాదాపు మూడు వందల వరకు ఆవిరియంత్రాలు ఉ ంటాయి. దాదాపు మూడు వేల మంది కూలీలు ఈప్రాంతానికి తరలివస్తుంటారు. పసుపు ఉడకబెట్టే కూలీలను ఎక్కడ చూసినా మహారాష్ట్రకు సంబంధించిన వారే ఉంటారు. పసుపు సీజన్‌లో వచ్చిన కూలీలు ఒక్కొక్కరు కనీసం రూ.40–50వేల వరకు సంపాదించుకుని తిరిగి వెళ్తారు. ఆవిరియంత్రం ద్వారా పసుపును ఉడకబెట్టే మహారాష్ట్ర గ్యాంగులకు డ్రమ్ము పసుపు ఉడకబెట్టినందు కు రూ.80 చెల్లిస్తారు. వీరు రోజుకు కనీసం 50 డ్రమ్ముల పసుపును ఉడకబెడతారు. దీంతోపాటు పసుపు తవ్వకానికి వెళ్తుంటారు. సీజన్ ముగిసే వర కు కూలీలు ఇక్కడే ఉంటారు. వీరు గత 15సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి పసుపు సీజన్‌లో వస్తున్నారు. మా గ్రామంలో కూడా కూలీ పనులే చేస్తుంటాం. పసుపు సీజన్ వచ్చిందంటే ని జామాబాద్ జిల్లాకు వస్తాం. పసుపు సీజన్ పూర్తయినంక తిరిగి వెళ్తాం. మాగ్యాంగ్‌లో ఎనిమిది మందిమి ఉన్నాం. ప్రతి రోజూ కనీసం రూ.500 ఒక్కో మనిషికి వచ్చేలా చూసుకుంటాం. మేము 15ఏండ్లుగా ఇక్కడికి వస్తున్నాం. మిషన్ ఓనర్ ఫోన్ చేయగానే ఇక్కడికి బయల్దేరుతాం. అందరం కలిసి పసుపును ఉడకబెట్టే పనులు చేస్తాం. ఒక్క డ్రమ్ము పసుపునకు రూ.80 ఇస్తారు. రోజుకు దాదాపు 50 డ్రమ్ముల పసుపును ఉ డకబెడతాం. సీజన్ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తాం.

# బడ్జెట్ వచ్చినా చెల్లింపులేవీ?



మోత్కూరు, : ఒక నెల వేతనం ఆలస్యమైతే నలుగురైదుగురు సభ్యులున్న కుటుంబాన్ని పోషించేందుకు యజమాని నానా ఇబ్బంది ఎదుర్కొంటాడు. అలాంటిది ఈ విద్యా సంవత్సరంలో హాస్టళ్లు తెరిచిన నాటి నుంచి ఎనిమిది నెలలుగా విద్యార్థుల డైట్ బిల్లును ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించేం దుకు వార్డెన్లు తంటాలు పడుతున్నారు.అయినా ప్రభుత్వానికి పట్టడం లేదని వసతి గృహాల సంక్షేమాధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్లకు అప్పగించాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లు పాలు, పెరుగు, కూరగాయలు, నిత్యావసర సరుకులు సరఫరా చేస్తారు. కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వం టెండర్లు నిర్వహించలేదు. దీంతో వసతి గృహ సంక్షేమాధికారులు సొంతంగా డబ్బు చెల్లించి సరుకులు సరుకులు సమకూర్చుతున్నారు. ఇంటి అవసరాలకు వాడాల్సిన వేతనాన్ని విద్యార్థులకు భోజనం అందించేందుకు వినియోగి స్తున్నారు. అంతేగాక దొరికిన చోటల్లా అప్పు చేసి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారు. ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 47 గిరిజన సంక్షేమ, 78 వెనుకబడిన తరగతుల సంక్షేమ, 80 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. మొత్తం 205 హాస్టళ్లలో సుమారు 25వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు.

# బల్దియాలో ట్రేడ్ లైసెన్సుల దందా!

జగిత్యాల :'ఆస్తిపన్ను వసూలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఓ వైపు కలెక్టర్ యాస్మిన్‌బాషా పురపాలక సిబ్బందిని ఆదేశించింది. ఈ మేరకు అన్ని విధాలా చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేసుకునేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఓవైపు సూచనలు జారీ చేస్తుంటే ఇంటి దొంగలే ట్రేడ్ లైసెన్సుల జారీని వ్యాపారంగా మలుచుకుంటున్నారు.' వాణిజ్య, వ్యాపారాలకు సంబంధించిన లైసెన్సుల జారీలోనూ బల్దియాలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. పట్టణంలో ఎలాంటి వ్యాపారం, వాణిజ్య అవసరాలకైనా బల్దియా ట్రేడ్ లైసెన్సు విధిగా పొందాలి. ఇందుకోసం మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది దరఖాస్తుదారుల వ్యాపారాన్ని చదరపు అడుగుల మేరకు లెక్కించి రుసుము నిర్ణయిస్తారు. ఈ మేరకు విధిగా ట్రేడ్ లైసెన్స్ జారీ చేయాల్సి ఉంటుంది. రెండేళ్లలో జారీ చేసిన ట్రేడ్ లైసెన్సుల్లో అత్యధిక శాతం అక్రమాలు చోటుచేసుకున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 167 ట్రేడ్ లైసెన్సులు, 2022-23లో 250 లైసెన్సులను పురపాలక సంఘం జారీ చేసింది. వీటి ద్వారా 2021-22లో రూ.4.31 లక్షలు, 2022-23లో రూ.6.83 లక్షల ఆదాయం బల్దియాకు సమకూరింది. వాస్తవంగా లెక్కిస్తే ట్రేడ్ లైసెన్సుల రూపంలో మరో మూడు వంతుల ఆదాయం బల్దియా కోల్పోయిందని స్పష్టమవుతోంది. ట్రేడ్ లైసెన్సుల జారీలో 80 శాతం అక్రమాలే కొనసాగుతున్నాయి. మీ సేవతో సంబంధం లేకుండా నేరుగా బల్దియా కార్యాలయంలో సిబ్బందిని కలిసి తమ వ్యాపారానికి సంబంధించి తప్పుడు సమాచారంతో లైసెన్సు పొందుతున్నారు.బల్దియా సూచించిన నిర్ణీత ధరలు కాకుండా ఇష్టారాజ్యంగా నమోదు చేసి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. మూడు, నాలుగు అంతస్థుల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నా ఒకే అంతస్థుగా చూపి అక్రమాలకు తెరలేపుతున్నారు. ఇందుకోసం వ్యాపారులు, సిబ్బంది ఏకమై రూ.వేలల్లో రుసుము ఎగనామం పెడుతున్నారు. స్థానిక మోచిబజార్‌లో పేరొందిన వస్త్ర దుకాణంలో 5 అంతస్థులకుగాను ఒకే అంతస్థులో 1364 చదరపు



అడుగులను చూపి కేవలం రూ.21,250 ట్రేడ్ లైసెన్సు చెల్లిస్తున్నారు. బైపాస్‌రోడ్డులో ఓ బహుళ అంతస్థులో ఉన్న సూపర్‌మార్కెట్ భవనానికి కేవలం ఒకే అంతస్థు అందులోనూ సింగిల్‌రోడ్డు చూపి రూ.24,960 మాత్రమే రుసుము చెల్లిస్తున్నారు. ఇక జాతీయ రహదారిలోని ఓ బార్ రెండంతస్థులు నిర్వహిస్తూ ఒకే అంతస్థుగా చూపి కేవలం రూ.7 వేలు చెల్లిస్తున్నారు. ఇలా పట్టణంలో వందకుపైగా వ్యాపార సంస్థలు బల్దియా ఆదాయానికి కుచ్చుటోపీ వేస్తున్నాయి. ఇందుకు ఏకంగా బల్దియా సిబ్బందే సహకరించడం గమనార్హం. ఉన్నతాధికారులు విచారణ చేస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. పట్టణంలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య అవసరాలకైనా పురపాలక ట్రేడ్ లైసెన్సు తప్పనిసరి. పురపాలక చట్టం-2019 ప్రకారం ఆయా వ్యాపార సంస్థలున్నచోట రహదారి వెడల్పు, వాణిజ్య కొలతల ప్రకారం ప్రభుత్వం ధరలు నిర్ణయించింది. ఈ మేరకు జగిత్యాల పురపాలక సంఘం 31.01.2021లో ఓ తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించింది. సింగిల్‌రోడ్డులో చదరపు అడుగుకు రూ.5, డబుల్‌రోడ్డుకు రూ.6, మల్టీలేన్‌కు రూ.8, బహుళ అంతస్థులకు రూ.10 చొప్పున ధరను తీర్మానం నంబరు 263 ద్వారా నిర్ణయించారు. ఏ వ్యాపారస్థుడైనా తన వ్యాపారానికి సంబంధించి ట్రేడ్ లైసెన్సు పొందాలంటే మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. ఈ మేరకు పురపాలక పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సంబంధిత ప్రదేశానికి వచ్చి వ్యాపారం నిర్వహించే ప్రదేశాన్ని చదరపు అడుగులో లెక్కించి ధర నిర్ణయిస్తారు. ఈ మేరకు రుసుము చెల్లించి ట్రేడ్ లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

# బల్దియా భూమిని అమ్మేశారు?

ఆదిలాబాద్:స్థిరాస్తి వ్యాపారులు చేసే అక్రమాలకు అధికారుల ప్రోత్సాహం తోడైతే అదికూడా సక్రమమే అవుతోంది. రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమైనా ప్రైవేటు పరమవుతుంది. ఆదిలాబాద్‌ను ఆనుకొని ఉన్న జీఎస్ ఎస్టేట్‌లో 5.02 ఎకరాల మున్సిపల్ స్థలానికి ఎసరుపెట్టే యత్నం జరుగుతోంది. అందులో ఇప్పటికే ఎకరం భూమిని అమ్మేసినట్లు తెలుస్తోంది. జీఎస్ ఎస్టేట్ పేరిట 241, 242, 245, 252, 253/1, 253/2, 253/3, 253/4 సర్వే నెంబర్లతో కూడిన 38 ఎకరాల్లో లేఅవుట్‌కు 2005లో డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్(డీటీసీపీ) అనుమతిచ్చింది. దీని ప్రకారం వాణిజ్య భవన సముదాయానికి 1.78 ఎకరాలు, నివాస భవన సముదాయినికి 15 ఎకరాలు, గ్రీన్‌పార్కు ఏర్పాటుకు ఎకరం, రహదారుల కోసం 16 ఎకరాలను వినియోగించాలి. రహదారుల్లోనే రింగ్ రోడ్డు పేరిట 200 అడుగుల రహదా రితోపాటు, సర్వీసు రోడ్డు కోసం ఇరువైపులా 40 అడుగుల చొప్పున 80 అడుగుల కోసం దాదాపు 5 ఎకరాలను లే అవు ట్ నిర్వాహకులు మున్సిపాల్టీకి గిఫ్టు చేసి ఇవ్వగా ఆ భూమి బల్దియా పరిధిలోకి వచ్చింది. ఇది ఆదిలాబాద్ నుంచి జీఎస్ ఎస్టేట్‌కు వెళ్తుండగా కుడివైపున ఉన్న ప్రైవేటు పట్టా భూమిని ఆనుకొని ఉంటుంది. దాదాపుగా రెండు దశాబ్దాల కిందట లేఅవుట్ కావడంతో మున్సిపాల్టీకి గిఫ్టు చేసి ఇచ్చిన అయిదెకరాలను ఎవరూ పట్టించుకోలేదు. లేఅవుట్ నిర్వాహకులు అప్పుల ఊబిలో చిక్కుకొని వాటిని తీర్చేందుకు ఆస్తులను కట్టబెట్టే దందా సాగింది. రింగ్‌రోడ్డు కోసం వదిలేసిన భూమిని సైతం తమకు కేటాయించాలని అప్పటి ఎమ్మెల్యే, ఎంపీలతో 2009, 2010, మున్సిపాల్టీ పాలకవర్గంపై ఒత్తిడి చేసినా ఫలితం లేకుండా పోయింది. తరువాత 200 అడుగుల రోడ్డును 100 అడుగులకు కుదించి మిగిలిన భూమి ఇవ్వాలనే బేరసారాలు చేసినా అప్పటి మున్సిపల్ కౌన్సిల్ అంగీకరించలేదు. ఇలా కాదనుకున్నారో ఏమో 2015లో ఆ భూమిని 884/15 దస్తావేజు నెంబరుతో ఎవరికీ తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం ఇటీవల బయటికొచ్చింది. అక్కడితో ఆగకుండా ఇటీవల హైదరాబాద్, ఆదిలాబాద్‌కు చెందిన కొంతమంది స్థిరాస్తి వ్యాపారులకు దీన్ని అమ్మేయడంతో విషయం బయటపడింది. జీఎస్ ఎస్టేట్‌ను ఆనుకొని ఉన్న



మున్సిపాల్టీ స్థలాన్ని ఆనుకొని ఉన్న రింగ్ రోడ్డు స్థలాన్ని కాజేసే ప్రయ త్నం జరుగుతుందనే విషయం మా దృష్టికి వచ్చింది. అది ముమ్మాటికీ మున్సిపాల్టీ స్థలమే. అక్రమంగా ఎవరైనా క్రయవిక్రయాలు చేస్తే చట్టపరంగా చర్యలు చేపడతాం. జీఎస్ ఎస్టేట్‌ను ఆనుకొని రింగ్‌రోడ్డు కోసం వదిలేసిన భూమి ఇది. పాత లేఅవుట్ యజమాని నుంచి కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్లుగా చేసి విక్రయించే దందా సాగుతోంది. 80ఠ80 సైజు ప్లాటును రూ.35,20,000, 80ఠ120 సైజు ప్లాటును రూ.52,60,000కు విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. రింగ్ రోడ్డు కోసం వదిలేసిన భూమి తమ లేఅవుట్ లోనిదేననే విషయం జీఎస్ ఎస్టేట్‌లోని చాలా మందికి తెలియదు. ఇదే ఆసరాగా కొంతమది స్థిరాస్తి వ్యాపారులు అధికారుల అండదండలతో రూ.కోట్ల విలువైన భూమిని కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోంది. జీఎస్ ఎస్టేట్ లేఅవుట్ పాత యజమాని నుంచి స్థిరాస్తి వ్యాపారులు కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన ఒప్పంద పత్రంలోని సారాంశమిది. 241 సర్వే నెంబరు పరిధిలోకి వచ్చే 42,400 స్క్వేర్ ఫీట్ల భూమిని 2005లో మున్సిపాల్టీకి చేసి ఇచ్చిన గిఫ్టును తొలగించి ఇవ్వాలని షరతు పెట్టారు. లేకుంటే పాత యజమానే బాధ్యులని స్పష్టం గా రాసుకున్నారు. అంటే ఇది ముమ్మాటికి మున్సిపాల్టీ స్థలమని అర్థమవుతోంది. ఒకవేళ స్థలాన్ని మున్సిపాల్టీ స్వాధీనం చేసుకుంటే డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలనేది స్థిరాస్తి వ్యాపారుల వ్యూహమనేది తెలియకనే తెలియజేప్పే వాస్తవమిది.

# దళితబంధుపై అధికారుల కసరత్తు



నిర్మల్,:ఈ సారి నియోజకవర్గానికి 1100 యూనిట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల 1వ తేదీనుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు.తొలి విడతలో నియోజకవర్గానికి 100మందిని ఎంపిక చేయాలన్న నిబంధన ఉండటంతో.నిర్మల్, ముథోల్‌లలో 100 మంది చొప్పున, ఖానాపూర్‌లోని నాలుగు మండలాల్లో 61 మందిని ఎంపి కచేసి యూనిట్లు స్థాపించారు. తొలి విడతలో ఎంపికచేసిన కొన్ని గ్రామాల్లో అనర్హులు (అధికార పార్టీ నాయకులు, ఉద్యోగుల కుటుంబాలు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి) పథకం వర్తింపజేశారనే ఆరోపణలు వచ్చాయి. నర్సాపూర్(జి) గ్రామంలో అనర్హులకు ఇచ్చారని ఆ గ్రామానికి చెందిన దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసిన విషయం విదితమే. మలి విడతలోనూ ఎంపిక ప్రక్రియ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండటంతో ఈసారి ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10 లక్షల చొప్పన ఆర్థిక సహాయం అందజేస్తుండటంతో.. చాలా మంది దీనిపై ఆశలు పెట్టుకున్నారు. తొలి విడత కొన్ని గ్రామాలకే పరిమితం కావడం.. రెండో విడతలో సంఖ్యను పెంచడంతో ఎక్కువ మంది ఈ సాయం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మొదటి విడతలో దళితుల సంఖ్య తక్కువగా ఉన్న గ్రామాలను ఎంపిక చేశారు. ఒకటి, రెండు గ్రామాలు మినహా ఎంపిక చేసిన అన్నింట్లో ఉన్న లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తింప చేయడంతో రాని వారంటూ ఎవరూ లేకపోవడంతో వ్యతిరేకత అంతగా కనిపించలేదు. రెండో విడతలో దళిత కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉన్న గ్రామాలు ఉండటంతో ఎంపిక ప్రక్రియ ఉత్కంఠ కలిగిస్తోంది. గ్రామం యూనిట్‌గా తీసుకుం టారా.. లేదంటే ఆయా గ్రామాల నుంచి కొన్ని కుటుంబాల చొప్పు న పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారా అనేది స్పష్టత రావడం లేదు. అధికారికంగా ఉత్తర్వులు ఇంకా రానప్పటికీ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఈ సారి జిల్లాలో నిర్మల్, ముథోల్ నియోజకవర్గంలో 1100 మంది చొప్పున, ఖానాపూర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 671 మందిని ఎంపిక చేయనున్నారు. లబ్ధిదారులు 104 అంశాల్లో ఉపాధి నిమిత్తం యూనిట్లు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. తొలి విడతలో ఎక్కువ మంది వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యమిచ్చారు. అత్యధికులు కార్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, వరికోత యంత్రాలు, సరకులు రవాణాకు వినియోగించే వాహనాలు కొనుగోలు చేశారు. ఇప్పటికే గ్రామాల్లో అవసరానికి మించి వాహనాలున్నాయి. దీంతో కొత్తగా కొనుగోలు చేసినవారికి ఉపాధి లభించని పరిస్థితి. పథకం కింద తొలి విడత ప్రక్రియ సమర్థంగా పూర్తి చేశాం. తొలి విడతలో 261 యూనిట్లు స్థాపించి రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉన్నాం. రెండో విడతపై ఉన్నతాధికారుల నుంచి మౌఖికంగా ఆదేశాలు వచ్చాయి. గ్రామాలు, లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత స్థాపనపై కసరత్తు చేస్తాం

# రాచబాటలో సమస్యల మేట



కేతేపల్లి :విస్తరించిన 65వ నెంబరు జాతీయ రహదారిపై ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల చేయాల్సిన పనులు నేటికీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులోని నకిరేకల్ బైపాస్ జంక్షన్ వద్ద అండర్ నిర్మించాలని ప్రతిపాదించినా ఆచరణలోకి రాలేదు. మల్లన్నగుట్ల వద్ద ప్రమాదకర కూడలిలో అండర్‌పాస్ నిర్మించాలని స్థానికులు పదేళ్లుగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల బస్‌స్టేజీల వద్ద జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ప్రతిపాదించిన పనులు ప్రారంభానికి నోచుకోలేదు. రాచబాటలో ప్రతిపాదించిన గ్రామాలలో సర్వీసు రోడ్ల వెంట డ్రైనేజీలను అవసరమైన చోట నిర్మించలేదు. గ్రామాలలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో వానలు వచ్చిన ప్రతిసారీ ఇళ్లముందు వర్షపు నీరు నిలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, చివ్వెంల, మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లోని 31 గ్రామాల్లో సర్వీసు దారులు ఉన్నాయి. వాటివెంట డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆందోళనలు చేస్తే సంబంధిత అధికారులు, గుత్తేదారులు హామీలు ఇస్తున్నారే తప్ప పనులు మాత్రం చేయడం లేదు. ఉమ్మడి జిల్లాలోని సుమారు పద్దెనిమిది గ్రామాల్లో సర్వీసు రహదారులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. సర్వీసుదారుల ఉన్న బస్‌షెల్టర్‌లు పల్లెలకు దూరంగా ఉండటంతో అవికూడా నిరుపయోగంగా ఉన్నాయి. జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రభుత్వం, అధికారులు అనేక హామీలు ఇచ్చారు. రహదారి విస్తరణలో స్థానికంగా చేయాల్సి పనులు సూచించాలని గుత్తేదారు సంస్థ, జాతీయరహదారుల అభివృద్ధి సంస్థ వారు కోరారు. వారి సూచనల మేరకు అవసరమైన ప్రతిపాదనలు ఇంజినీరింగ్ నిపుణుల సహకారంతో అందజేశాం. అయినా పట్టించుకునే వారు లేరు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

# తగ్గిన కొనుగోలు.. కానరాని కాసులు

గజ్వేల్: రెండేళ్లుగా ఆదాయం అంతంత మాత్రమే వచ్చింది. పంటల దిగుబడి పడిపోవడం, కొందరు ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి పంటల విక్రయించుకోవటం కారణంగా ఆదాయం రావటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది కూడా లక్ష్యం నెరవేరలేదు. పంటలను కొనుగోలు చేసే కేంద్రాలు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కొనుగోళ్ల మొత్తంలో చెల్లించే 1 శాతం ఫీజును మార్కెట్లు తమ ఆదాయంగా పరిగణించుకుని ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాల పరిధిలో వివిధ అభవృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారు. గ్రామాల్లో అనుసంధాన రోడ్లు, పశువైద్య శిబిరాలు, మార్కెట్‌యార్డుల్లో వసతుల కల్పన, షెడ్లు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తుంటారు. జిల్లాలో మొత్తం 14 మార్కెట్ కమిటీలున్నాయి. 1.50 లక్షల మంది ఏటా రెండు సీజన్లు కలిపి 8.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. ప్రైవేటు వ్యాపారులు ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి సెస్సు చెల్లిస్తుంటారు. గత వానాకాలం సీజన్‌లో ప్రకృతి సహకరించక పంటల దెబ్బతిన్నాయి. దిగుబడి పడిపోయింది. ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన పత్తి మూడు నుంచి ఐదు క్వింటాళ్లకు తగ్గింది. ధాన్యం, మొక్కజొన్నలు, ఇతర పప్పుదినుసు



పంటల దిగుబడి రాలేదు. ఈ సారి పత్తికి బహిరంగ మార్కెట్‌లో అధిక ధర లభించటంతో సీసీఐ కొనుగోళ్లు నామమాత్రంగా మారాయి. పంటల ఉత్పత్తి పడిపోవటంతో కొనుగోళ్లు లేక మార్కెట్‌కు రావాల్సిన ఆదాయం సరిగా రాకుండాపోయింది. దీంతో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపై ప్రతికూలత నెలకొంది. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. బకాయిలు వసూలు చేసి ఈ ఏడాది లక్ష్యాన్ని చేరుకుంటామని జిల్లా ఏడీఎం రియాజ్ పేర్కొన్నారు.

# జాతీయ రహదారి వెంట నామమాత్రంగా పనులు

సంగారెడ్డి: జాతీయ రహదారి 65 పక్కన ప్రవహిస్తున్న మురుగు కాలువలను తలపిస్తోంది. దీనివల్ల రోడ్డు కుచించుకుపోవడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈనెల 6న సంగారెడ్డి పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావు ఈ విషయాన్ని గమనించారు. తక్షణం సమస్య పరిష్కరించాల్సిందిగా పంచాయతీ, పురపాలిక అధికారులను ఆదేశించారు. మరోసారి వచ్చేసరికి పూర్తిస్థాయిలో పనులు చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కొన్ని చోట్ల మొక్కుబడిగా పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మురుగు ప్రవహించేందుకు పైపులు వేయాల్సిన అధికారులు చాలా చోట్ల తవ్వి అలాగే ఉంచారు. రోడ్డుపై పోసిన మట్టికుప్పల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమేర్పడింది. కంది చౌరస్తా దాటిన తర్వాత నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మధ్యదూరంలో రెండు చోట్ల మలుపులు తీసుకునే అవకాశం ఉంది. వాహనాల వేగం తగ్గించేందుకు వీలుగా సూచికలు, ఏర్పాట్లు ఉండాలి. ఈ దిశగా ఎలాంటి చర్యలు లేవు. ఇటీవల సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ కుమారుడు ప్రశాంత్ ఈ మార్గంలోనే మృత్యువాతపడ్డారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు



దృష్టికి అక్కడే ఉన్న కొందరు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. రహదారి పక్కనే లారీలు నిలపడం, ఇసుక నింపుతుండటంతో రోడ్డు వెంట ఆ ఇసుక ప్రమాదకరంగా నిలుస్తోంది. పూర్తిగా మట్టితో నిండిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రెండు కిలోమీటర్ల పొడవునా పనులు పూర్తయ్యేలా చూడాలని, ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# కాలుష్యం తగ్గి.. హరితం సిద్ధించేలా!

జిన్నారం: హైదరాబాద్ మహా నగరానికి చేరువులో జిన్నారం మండలం ఖాజీపల్లిలో 1650 ఎకరాల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ దత్తత తీసుకొని రూ.2 కోట్ల విరాళం ఇచ్చారు. అటవీ అభివృద్ధి పనుల్లో భాగం గా సీత్రూ వాల్ నిర్మాణంతో పాటు మరికొన్ని పనులు చేపట్టారు. ఈ అడవి పరిధి కిష్టాయపల్లి శివారులోని 25 ఎకరాల్లో అరుదైన మొక్కలు నాటారు. ప్రస్తుతం మరో 25 ఎకరాల్లో ఎస్ఎంఎం ప్లాంటేషన్ కోసం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సుదీర్ఘకాలం నిర్లక్ష్యానికి గురైన అడవిలో వివిధ రకాల మొక్కలు నాటి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. ఖాజీపల్లి అటవీ ప్రాంతం కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట, మియాపూర్, చందానగర్‌తో పాటు.. పటాన్‌చెరు, జిన్నారం మండలాల్లోని పారిశ్రామికవాడలకు అనుకూలమైనది. దీంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ఇటు అడవిని రక్షించుకోవడంతో పాటు పారిశ్రామికవాడల నుంచి వెలువడే వాయు కాలుష్యానికి విరుగుడు



ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఖాజీపల్లి పరిధిలోని కిష్టాయపల్లి ప్రాంతాన్ని ప్రత్యేకంగా ఎంపిక చేసి..అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడి అడవిలో చెట్ల కంటే పిచ్చి మొక్కలే అధికంగా ఉన్నాయి. వాటిని తొలగించి.. చదును చేసి.. మొక్కలు నాటనున్నారు.

# పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పశ్చిమ ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు



చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు. తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. పశ్చిమ ప్రకాశంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఓ అధికారి కనుసన్నల్లో మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**